

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

# అత్యంత అవినీతి కార్పొరేషన్ నూడాలోనే..

## జిల్లా కలెక్టర్ ఆనంద్ వినతి పత్రం అందించిన ఆనం వెంకటరమణా రెడ్డి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో మార్ట్ గేజ్ స్కాం లో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు అత్యంత ఎక్కువ అవినీతిమయమయ్యాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి తెలిపారు. మార్ట్ గేజ్ స్కామ్ సంబంధించి ఆక్యు పెన్సీ ధ్రువీకరణ అందజేయకుండానే మార్ట్ గెజీ విడుదల చేశారన్నారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్‌కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ ఆవరణంలో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తి అవినీతిమయం అయింది అన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో అధికారులకు డబ్బులు ఇస్తే ఎక్కడైనా చెన్నై, వైజాగ్ తదితర ప్రాంతాల్లో కూడా స్థలాలకి అప్రూవల్ ఇస్తారు. రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణకు, ప్రభుత్వంకు మచ్చ తేవాలని అధికారులు చూస్తున్నారు. నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజని అధికారులు బలి చేయాలని చూస్తున్నారు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణ రెడ్డి అన్నరు.

## నేడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాక



**విడవలూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు అందించడం జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయాలి- ఎమ్మెల్యే





**వలేటివారిపాలెం డిసెంబర్ 2 ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. గ్రామాల్లో నెలకొన్న మౌళికసమస్యల పరిష్కారానికి ఆయా గ్రామ పంచాయతీలలో అందుబాటులోని నిధులను ఉపయోగించాలని ఆయన పంచాయతీ అధికారులుకు సూచించారు. సోమవారం వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్రదేవ్ అధ్యక్షతన ప్రభుత్వ అధికారులు పనితీరుపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని తొలుత సన్మానించారు. తదుపరి పంచాయతీలవారీగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు-పరిష్కారమార్గాలపై కార్యదర్శులుతోపాటు ఆయా గ్రామానికి చెందిన పలువురు నాయకులుతో చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న మురుగుకాలువులు, పారిశుధ్యం, వీధిలైట్లు, మంచినీరు తదితర సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. గత ప్రభుత్వహయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు 15ఆర్ధికసంఘం నిధులు నుంచి 1400కోట్లు విడుదలైనాయని అన్నారు. ఇటీవల నియోజకవర్గంలో సీసీ రోడ్లునిర్మాణానికి రూ.15కోట్లు నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయన్నారు. అధికారులు నాయకులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి, సుపరిపాలనకు, గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లారు. పలు సమస్యలపై వినతిపత్రాలను తహసిల్దార్ అమీద్‌కి అందచేశారు. రామచంద్రాపురం సిరిగిరి చెందిన సర్వేనంబరు 278ఆన్‌లైన్ కనపడడం లేదని సిరిగిరి కొండారెడ్డి అర్జీని అందచేశారు. ఇందులో 8ఎకరాలు కనపడడం లేదని ఆరోపించారు. దీనితోపాటు పలు సమస్యలను వివరించారు. సత్వరమే పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యే తహసిల్దార్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ శ్రీనివాస్, హౌసింగు ఏఈ నాగరాజు, విద్యుద్ ఏఈ మధుబాబు, ఆర్‌డబ్లుఎస్ ఏఈ శిరీషా, ఏపీవో మహేష్, ఈవోఆర్డీ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, డాక్టర్ మణిదీపిక తెదేపా నాయకులు మాదాల లక్ష్మినరసింహం, మాజీ ఎంపీటీసీ ఎమ్మెల్యే అనుచరులు పొడపాటి నరసింహం, కాకుమాని హర్ష, వలేటి నరసింహం, వలేటి మధు, కొంకా రమేష్, కొంకా మాల్యాద్రి, డీలరు ఆంజనేయులు, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజా, అయ్యవారిపల్లె నుంచి పాలేటి రవి, కాకర్లపాలెం నుంచి కొండలరావు, పోకూరు నేతల తిరుమలరావు, గట్టమనేని లక్ష్మినరసింహం తదితరులు ఉన్నారు.

## ఫించన్ పంపీణిలో జిల్లాలో బుచ్చి అర్బన్ టాప్

### కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్



**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణిలో నెల్లూరు జిల్లాలో బుచ్చి అర్బన్ ప్రథమస్ధానం సాధించగా కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్షేత్రస్ధాయిలో ఎప్పటిప్పుడు పర్యవేక్షిస్తు లబ్దిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పెన్షన్లు ఇచ్చినందుకు కమీషనర్‌కి ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా కమీషనర్ బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫాల్టీలో సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు. సచివాలయ సిబ్బంది కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వరమే చర్యలు

### ఎస్పీ జీ కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్.పి. మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 78 ఫిర్యాదులు రాగా అందులో ఎక్కువగా ఉద్యోగాల పేరుతో మోసపోయమంటూ వచ్చిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి. మరో ఫిర్యాదులో బాలాజీ నగర్ పరిధికి చెందిన చందు రఘు వర్ధన్ అనే వ్యక్తి తక్కువ రేటుకు బంగారం ఇప్పిస్తానని నమ్మించి నెల్లూరు టౌన్ పరిధికి చెందిన కాజా మస్తాన్ మరో ఏడు మంది వద్ద సుమారు 3 కోట్లు వరకు నగదు తీసుకొని మోసం చేసాడని, విచారించి న్యాయం చేయాలని బాధితులు ఎస్పీని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, డీటీసీ డీఎస్పీ గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సా యంత్రానికి 9963 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసి లు కాగా ప్రస్తుతం జలాశయంలో 69.989 టిఎం సిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు2000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.485 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 212 అర్జీలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను ఎక్కడా జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**నుడా, నెల్లూరు కార్పొరేషన్ అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోవాలి :** ఆనం వెంకట రమణారెడ్డి నెల్లూరు నగరపాలకసంస్థ, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా)లో అపార్ట్‌మెంట్లకు, భవనాలకు నిబంధనలను తుంగలో తొక్కి భారీగా డబ్బులు తీసుకుని అనుమతులు మంజూరు చేస్తున్నారని ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మార్టిగేజ్ స్కాంను బయటపెట్టానని, హైకోర్టులో కూడా కేసు జరుగుతుందన్నారు. అయినా అధికారులు ఎవ్వరూ భయం లేకుండా తమ అక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. బిల్డర్లతో కుమ్మక్కై నుడా, కార్పొరేషన్ అధికారులు మంత్రి నారాయణకు, ఐఎఎస్ అధికారులకు చెడ్డపేరు తీసుకురావాలని చూస్తున్నారని, వీరి ఆటలు సాగనివ్వమన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**భూమి ఆక్రమించారని వృద్ధురాలు ఆత్మ హత్యాయత్నం :** మనుబోలు మండలం వీరంపల్లి గ్రామానికి చెందిన హైమావతి అనే వృద్ధురాలు తన పొలాన్ని పక్క పొలం వ్యక్తి ప్రభాకర్ అనే వ్యక్తి ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నాడని, ఎవరూ న్యాయం చేయడం లేదని సోమవారం కలెక్టరేట్‌లో పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించింది. పోలీసులు అడ్డుకుని ఆమెను అధికారుల వద్దకు తీసుకెళ్లారు.

**శ్మశానవాటికను ఆక్రమిస్తున్నారని ఆందోళన :** విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆక్రమణదారులు ఎప్పటినుంచో ఉన్న శ్మశానవాటికను ఆక్రమిస్తూ ఇళ్లను నిర్మించుకుంటున్నారని ఆ గ్రామ ముస్లింలు కలెక్టర్‌కు అర్జీ అందించారు. తమ శ్మశానవాటికను ఆక్రమణదారుల నుంచి కాపాడి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 212 అర్జీలు :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 212 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 95, మున్సిపల్ శాఖకు సంబంధించి 23, సర్వేకు 13, పంచాయతీరాజ్‌శాఖకు 11, సివిల్ సప్లయిస్‌కు 11, ఇరిగేషన్‌కు 10, పోలీసుకు 6, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 5 అర్జీలు అందాయి. అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**జిల్లాలో తుఫాను నష్టాల నివేదికలను అందించండి :** కలెక్టర్ జిల్లాలో గత మూడురోజులుగా ఫెయింజల్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసినందున, జరిగిన నష్టాలను పూర్తిస్థాయిలో అంచనావేసి నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. భారీ వర్షాల నష్టాలపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షాల వలన దెబ్బతిన్న ఇళ్లు, పంట నష్టం, ధ్వంసమైన రోడ్లు తదితర నష్టం వివరాలను ఆయాశాఖల వారీగా నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. వర్షప్రభావంతో నష్టపోయిన బాధితులందరిని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, సమగ్రశిక్ష ఏపిసి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపాలనలో టిడిపి కార్యకర్తలు బాగా నలిగిపోతున్నారు

## దగదర్తి పోలీసుస్టేషన్‌వద్ద మాలేపాటి బైఠాయింపు





**దగదర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** తెలుగుదేశంపాలనలో టిడిపి కార్యకర్తలు బాగా నలిగిపోతున్నారని టిడిపిరాష్ట్ర కార్యదర్శి మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుడు రవీంద్రనాయుడులు ఆందోళన వ్యక్తం చేశారు. దగదర్తిలో బడుగు, బలహీనవర్గాలకు చెందిన టిడిపి నేతలపై పోలీసులు వేధింపులను నిరసిస్తూ దగదర్తి పోలీసుస్టేషన్‌వద్ద టిడిపిరాష్ట్ర కార్యదర్శి మాలేపాటి సుబ్బానాయుడు, ఇరిగేషన్‌బోర్డ్ మాజీ డైరెక్టర్ రవీంద్రనాయుడులు సోమవారం బైఠాయించారు. జిల్లా ఎస్పీ జోక్యం చేసుకునేవరకు స్టేషన్‌వద్దే బైఠాయిస్తామని తెలిపారు. కావలి నియోజకవర్గంలో వైసిపిపాలనే ఇంకా సాగుతుందని తెలిపారు. ఈ దౌర్జన్యాలు సహించేది లేదంటూ హెచ్చరించారు. వైసిపినేత ఇచ్చిన ఫిర్యాదుకు దగదర్తి పోలీసులు టిడిపినేతలపై కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్తీక్ అనేయువకుడిని పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి చితకబాదినట్లు ఆరోపించారు. టిడిపిపాలనలో టిడిపివారికే రక్షణలేకుండా పోయిందని వారు మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో తనపై 14 కేసులు పెట్టారన్నారు. ఇప్పుడుకూడా కేసులతో వేధిస్తున్నారని మాలేపాటి సుబ్బానాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. కలలోకూడా ఊహించని పరిణామాలు చూస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించామన్నారు. వైసిపి ప్రభుత్వంలాగే ఇంకా దారుణాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ లు కావలి నియోజకవర్గ పరిస్థితులను తెలుసుకుని ప్రజలను కాపాడాలన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన గొర్రెపాటి కార్తీక్‌పై కేసుపెట్టి నానా రకాలుగా హింసించడం సరికాదన్నారు. టిడిపి కార్యకర్తలకు ఏకష్టంవచ్చినా మాలేపాటి సోదరులు అండగా ఉంటూ కాపాడుకుంటామన్నారు. ఎవ్వరూ భయపడాల్సిన అవసరంలేదన్నారు. దగదర్తి పోలీసు స్టేషన్‌లో కేసుపెడితే బిట్రగుంట పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి పోలీసులు చిత్రహింసలకు గురిచేస్తే ఏమిటన్నారు. తెలుగుదేశంపార్టీకి పనిచేసినవారిపై కేసులుపెట్టి వేధించడం ఏమిటన్నారు. జిల్లా ఎస్పీ నుంచి సరైన హామీవచ్చేవరకు లేచేదిలేదని మాలేపాటి సోదరులు భీష్మించుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈలోగా జిల్లా ఎస్పీ కార్యాలయంనుంచి సమాచారం రావడం, బిట్రగుంట ఎస్ఐకి వినతిపత్రం అందచేసి జిల్లా ఎస్పీని కలిసేందుకు మాలేపాటి సోదరులు వెళ్లారు. పోలీసుస్టేషన్‌వద్ద బైఠాయింపు కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి నేతలైన మాలేపాటి సోదరుల బైఠాయింపు జిల్లాలో చర్చనీయాంశానికి దారితీసింది.

# పునరావృత్తం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించండి అదనపు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థలాల ఆక్రమణల పై ఫిర్యాదులు అందుతున్నాయని, ముఖ్యంగా విలీన గ్రామాలైన కుసమ హరిజనవాడ, రాయపు హరిజనవాడ తదితర ప్రాంతాలకు సంబంధించిన స్మశానవాటిక ఆక్రమణలకు గురవుతున్న ఫిర్యాదు పై స్థానిక తహసిల్దార్ తో చర్చించామని, సంయుక్తంగా విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైను కాలువల నిర్మాణానికి సంబంధించి అందుకున్న ఫిర్యాదులను ఆర్థిక అంశాల నేపథ్యంలో సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు బదిలీ చేసామని తెలిపారు. వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ హెల్ప్ లైన్ విభాగం ద్వారా వివిధ మధ్యమాల నుంచి అందుకున్న ఫిర్యాదులకు 80 శాతం వరకు పరిష్కారం అందించగలిగామని అదనపు కమిషనర్ వెల్లడించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ -8, టౌన్ ప్లానింగ్ -2, పబ్లిక్ హెల్త్ -1, రెవెన్యూ -1, మొత్తం 12 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం యస్.ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్,, మేనేజర్ ఇనాయత్తుల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కూపంగా తయారైన జొన్నవాడ కామాక్షితాయి సన్నిధి

## దేవాదాయ శాఖ మంత్రిగారు పట్టించుకోండి







**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** గత కొన్ని నెలల క్రితం వరకు భక్తులతో కళకళలాడుతు కనిపించిన జొన్నవాడ కామాక్షితాయి సన్నిధి మురికి కూపంలా తయారైంది. ఆలయానికి వచ్చిన భక్తులు తీవ్ర అసంతృప్తితో తిరిగి వెళుతున్నారు. కార్తీక దీపాలు వెలిగించేందుకు వచ్చిన భక్తులు అమ్మవారి సన్నిధి వద్ద ఉన్న మెట్ల పక్కన అపరిశుభ్రవాతావారణం చూసి ఔరా! అంటు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారు. అమ్మవారి ఆలయానికి ఆలనా పాలన కరువైంది. ఒక్కసారి దేవాదాయ శాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జొన్నవాడ దేవస్ధానం ఆఖస్మిక తనీఖి చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. గతంలో ఆలయం భక్తులతో కిటకిటలాడుతు కనిపిస్తుండేది. ప్రస్తుతం అందుకు విరుద్ధంగా ఉంది.

**ఆలయానికి దాతలు కూడా కరువైయ్యారు :** ప్రస్తుతం జొన్నవాడ పరిస్ధితి ఆనోట ఈనోట పాకి భక్తులు రావడం కూడా తగ్గిపోతుంది. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన రాజా అనే భక్తుడు ఏకంగా ఇఒపైన ముఖ్యమంత్రికి, దేవాదాయశాఖ మంత్రికి కూడా ఫిర్యాదు చేశాడు. మాల వేసుకొని అన్నదాన సత్రంలో భోజనానికి వెళితే తమని అవమానకరంగా ఇఒ నిర్ధాక్షణంగా లేపివేశా డని ఆ భక్తు డు లోకా యుక్తకు వేశా డు. ఒక పక్క దేవాలయాలను పరిరక్షించుకోవాలని పలు ధార్మిక సంస్ధలు గుంతు చించు కుంటుంటే ఇక్కడ అందుకు విరుద్ధంగా జరుగుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. జొన్నవాడ ఇఒ అటు వెంకటగిరి, ఇటు జొన్నవాడ, గ్రూప్ టెంపుల్స్ అన్ని చూడలేక పోతున్నారని భక్తులకు విమర్శలు చేస్తున్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి జొన్నవాడ కామాక్షితాయికి పూర్వవైభవం తెచ్చేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# బడుగువర్గాల తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

## దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి




కావలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త బడుగువర్గాలకు చెందిన తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లాఅ ధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్ చేశా రు. సోమవారం కావలి ఆర్డీఓ కా ర్యాలయ ఆవరణంలో దళిత సం ఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిర సన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓకు వితనిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. కావలి డివిజన్‌లో విడవలూరు నుం చి కావలిరూరల్ మండలం వరకు అనేక ఎస్సీ, ఎస్టీకాలనీలలో నీరుచేరి కాలనీవాసులు నరకయాతనప డ్డారన్నారు. పదిరోజులపాటు కాలనీవాసులు నానా ఇబ్బందులుపడ్డారన్నారు. స్థానిక అధికారులుకానీ, ప్రజాప్రతినిధులకానీ పలకరించినపాపాన పోలేదన్నారు. కేవలం బడుగువర్గాలు 500ల రూపాయలు ఇస్తే ఓట్లువేస్తారని మాట్లాడుతున్నారన్నారు. తుఫాన్‌లో అల్లూరు మండలం గోగులపల్లి గ్రామంలో పొలాలమధ్య ఉన్నవారిని పరామర్శించి ఆహారంకూడా అందించలేదన్నారు. విడవలూరు మండలం ఊటుకూరులో యానాదులు ఇంకా నీటిలోనే ఉన్నారన్నారు. నీరుచేరిన కాలనీల్లో 25కేజీల బియ్యం, 5వేల రూపాయలు నగదు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తుఫాన్ బాధితులందరికీ వరదసాయం అందించాలన్నారు. ఇప్పటికే పదిరోజులనుండి ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఎంతో నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సాధు ప్రసాద్, చెరుకూరి జనార్దన్, ఆత్మకూరి మోహన్‌రావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌పై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన




**కందుకూరు, డిసెంబర్ 2,** ప్రభాతవార్త ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై జరి గిన దాడికి నిరసనగా ఆమ్ ఆద్మీ పార్టీ జోన్- సీ కన్వీనర్ నేతి మహేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగాన్ని బీజేపీ గుండాల నేంచి కాపాడాలని కోరుతూ నినా దాలు చేయడం జరిగింది. అంతక ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు ఇచ్చిన అవ కాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత విద్య, ఉచిత వైద్యం, సురక్షిత నీరు, అప్పులు లేని పరిపాలన అవినీతి రహిత పరిపాలన ఎలా ఉంటుందో దేశ ప్రజలకు ఒక ఆదర్శంగా నిలిచి పరిస్థితి ఉందని అన్నారు. ఢిల్లీ శాంతి భద్రతలను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకోవడం, ముఖ్యంగా లెఫ్టినెంట్ గవర్నర్ పెత్తనంతో ఢిల్లీ గ్యాంగ్ స్టర్‌లకు నిలయంగా మారిపోవడం దురదృష్టకరం అని ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తాలూకా ప్రచారంలో భాగంగా ప్రజలను కలుస్తున్న అరవింద్ కేజ్రీవాల్ మీద మూడో సారి బీజేపీ గుండాలతో దాడి చేయించడం అంటే ఢిల్లీ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో బీజేపీ దాడులకు పాల్పడుతుందన్నారు.విశ్రాంత ఉద్యోగులు పాలేటి కోటేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, భాషా, ఈశ్వరమ్మలతో పాటు పలువురు మేధావులు, నాయకులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సి తీనికి చేసిన టాస్కపోర్స్ బృందం



**సీతారామపురం డిసెంబర్ 2 ప్రభా తవార్త** మండలకేంద్రమైన సీతారామ పు రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన టాస్కపోర్స్ అధికారుల బృందం తనీఖీ చేశారు.ఈ సందర్భంగా ఏఎఎన్ఎం లు,ఎంఎల్ హెచ్ పిఎస్‌ల రికార్డులను పరిశీలించారు. హెచ్ ఎంఐఎస్ ఆర్‌సిహెచ్ రికార్డులను పరిశీలన చేసి గర్భవతుల నమోదు దగ్గరుండి బిడ్డ ఆరోగ్యంగా ఉండే వరకు వ్యాక్సినేషన్ నమోదు,పరిశీలన వివరాల నమోదు వంటి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా టాస్కపోర్సు డిపిఒ రమేష్ బృందం,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఎ.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇవ్వాలంటూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభా తవార్త** నేలటూరి పంచాయతీ కొండా యపాలెం మజిర సర్వరాబాద్ గ్రా మంలో 1977 లో సర్వే నెంబర్ 740లో ఆ గ్రామానికి చెందిన దళి తులు గొల్లపల్లి గురవయ్య గొల్లపల్లి చిన్న వెంకటయ్య గడ్డం చిన్న య్య, గొల్లపల్లి చిన్న బాల ఓబయ్యలకు అప్పటి ప్రభుత్వం సీజేఎఫ్ఎస్ క్రింద సుమారు పది ఎకరాలు ఇచ్చింది. అందులో అప్పటి నుంచి వర్షాభావ పంటలు పండించుకుంటూ సాగు చేసుకుంటూ ఉంటున్నారు. ఆ తరువాత ట్రాన్స్‌ఫార్మర్లు నిర్మించుకుని బోర్లు వేసుకుని ప్రస్తుతం వరి కూడా సాగు చేస్తున్నారు. 2018వ సంవత్సరంలో అదే పొలాలకు సీజేఎఫ్ఎస్‌ను రద్దు చేస్తూ అసైన్‌మెంట్ కింద మారుస్తూ ఉన్న నేపథ్యంలో సంబంధిత రైతులకు ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆ పొలాలను రద్దు చేశారని ఇది ప్రభుత్వ భూమిని వీఆర్వో మాలకొండయ్య బోర్డులు నాటి వెళ్లారు. దీంతో ఆందోళనకు గురైన రైతులు సోమవారం తహశీల్దార్ సుభద్రను కలిసి తమ గోడును వెలిబుచ్చుకున్నారు. తమాషా ఏమిటంటే తహశీల్దార్‌కు తెలియకుండానే సంబంధిత పొలాల్లో వీఆర్వో ప్రభుత్వ భూమిగా ఫ్లెక్సీలు పెట్టడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ కథ కంచికి ఎలా చేరుతుందో వేచి చూడాల్సిందే మరి. ఈ కార్యక్రమంలో దళిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలన



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండలం రామన్నపాలెం గ్రామంలో వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను శాస్త్రవేత్తలు కేవీక్ కో ఆర్డినేటర్ శివజ్యోతి సోమవారం పరివేక్షించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాల్లో ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించి ఒక ఎకరం కి బూస్టర్ డోస్ 25 కేజీలు యూరియా, 15 కేజీలు పొటాష్, కార్బన్ డిజైన్ ఒక గ్రామం లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి వాడుకోవాలని సలహాలు సూచనలు అందించారు. అదే విధంగా ఐదు సెంట్లు భూమిలో నారుమడిలో ఒక కేజీ యూరియా, కేజీ పొటాషియం వాడాలన్నారు. అనంతరం సైంటిస్ట్ ఓబయ్య పొలాలను పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ మధుసూదన్, ఏ డి ఏ కోవూరు డి .సుజాత, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్. శ్రీలక్ష్మి, వి ఏ ఏ ఆర్. నిహారిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 'కండె' మృతి బాధాకరం



**వింజమూరు,డిసెంబర్2,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లికి చెందిన కండె రమణయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. కండె రమణయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంటనే టిడిపి నాయకులను కండె రమణయ్య ఇంటికి పంపించి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ కండె రమణయ్య యువకుడి వలె తెలుగుదేశంపార్టీలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ గెలుపుకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ అందించేవాడన్నారు. అలాంటి వ్యక్తి గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని దేవుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో ఏగినేని శ్రీనివాసులునాయుడు, బొరిగర్ల వెంకటేశ్వర్లు , ఇతరనాయకులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ బాధితులకు సాయం అందించిన నలంద విద్యార్థులు



**కావలి, డిసెంబర్02 ప్రభా తవార్త** కావలిపట్టణంలోని గోళ్లమూడివారి వీధిలోని నలంద ఒలంపియాడ్ పాఠశాల విద్యా ర్థులు ఎయిడ్స్ బాధితులకు పలు వస్తువులు అందచేశారు. ఎయిడ్స్ డే సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం ఈ పాఠశాల విద్యా ర్థిని, విద్యార్థులు ఎయిడ్స్‌బా ధితులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు, బిస్కెట్లు, చీరెలు అందచేశారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల స్టూడెంట్స్‌క్లబ్ లీడర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని తెలిపారు. ఇతరులకు సహాయంచేయడం, నిస్స హాయులను ఆదుకోవడంవంటి మంచి అలవాట్లను నలంద విద్యాసంస్థల విద్యార్థులు చిన్నవయసునుంచే అలవర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

# సింహాద్రి రావు కి ఉత్తమసేవా అవార్డు



**బిట్రగుంట,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ప్రపం చ ఎయిడ్స్ దినం సందర్భంగా నెల్లూరు హా లు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు 3 దశాబ్దాల కాలంగా ఎయిడ్స్ వ్యా ధి బారిన పడిన వారికి అందించిన సేవలు గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సేవా పుం˘స్కారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యం పెంచలయ్య గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలంగా వరుసగా ప్రతి సంవత్సరం డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా తమ సేవలు గుర్తించి అవార్డులు అందజేయడం నా అదృష్టం గా బావిస్తున్నాని అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయన్నారు కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నోడలు అధికారి డాక్టర్ ఖాదర్ వలి నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ మహేంద్ర రెడ్డి నెల్ సి యు ఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మునక పొలాల్లో శాస్త్రవేత్తల పరిశీలన



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రా మంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కు నీట మునిగిన వరి పొలాలను సో మవారం జిల్లా కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ లలితా శివజ్యోతి, డాక్టర్ ఓబయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మునక పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలాల్లో నీరు తీసివేయగానే యూరియా 15 కిలోలు , పొటాష్ 15 కిలోలు ఎకరాకు వాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా పొటాష్‌ను తప్పకుండా ఉపయోగించాలని, దీని వలన పైరుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా కొడుపులు నివారణకు కార్బోఫిరాన్ గుళికలు 5 సెంట్ల నారుమడికి ఒక కిలో.. నాటిన పొలానికి ఎకరాకు 10 కిలోలు వేసుకోవాలన్నారు. ఆకుముడత పురుగు ఆశించి ఉంటే అందులో పురుగు బతికి ఉంటే గమనించి ఫ్లూ బెన్నిమైడ్ 20 మి.లీ ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ మధుసూదన్‌రావు, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, మౌనిక, రైతులు ఉన్నారు.

# మానసిక దివ్యాంగులకు దుప్పట్లు వితరణ



**కావలిరూరల్, డిసెంబర్ 2 ప్రభాతావార్త** కావలి 1వపట్టణ పోలీసు కానిస్టేబుల్ షేక్.బాబుల్, రమీజ దంపతుల కుమార్తె షేక్.సోఫియా 7వ పుట్టిరోజు సందర్భంగా సంయుక్తసేవాసంస్థ ఆధ్వర్యంలో కావలిపట్టణంలోని భవితకేంద్రంలో ఉన్న మానసిక దివ్యాంగులకు సోమవారం దుప్పట్లు వితరణ చేయడం జరిగింది. అలాగే, దాత ప్రవాస భారతీయులు కీర్తిశేషులు స్వర్ణ అనూష మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త స్వర్ణ తిరుపతిస్వామి, కుమార్తె ధన్యశ్రీ స్వర్ణల సహకారంతో కావలిపట్టణం పరిసప్రాంతమైన బుడమగుంట కాలనీలో వందమంది పేదలకు ఎగ్ బిరియాని పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ సభ్యులు విశ్రాంత బిసి హాస్టల్‌వార్డెన్ షేక్.ఖాదర్‌బాష, దాతలు షేక్.బాబుల్, రమీజ దంపతులు మరియు వారి కుమార్తెలు, సంస్థ అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



కందుకూరు, డిసెంబర్ 2, ప్రభా తవార్త మండలంలోని ఓగూరు, మహాదేవపురం, పలుకూరు, మో పాడు గ్రామాల్లో ఫెంగల్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న పం టలను మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి.అనసూయ, కేవీకే శాస్త్రవేత్త డా క్టర్ ఈ.వెంకటేష్ పంటలను సందర్శించి పరిశీలించారు. శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మినుము పంట పూత, పిందె దశలో ఉందని, వర్షాల కారణంగా నీరు నిలబడకుండా కాలువలు తీసుకుని బయటకు పంపాలని అన్నారు. చల్లని వాతావరణం వలన బూడిద తెగులు రాకుండా మైక్రో బుటానిల్ 1.0 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా అమిస్టర్ టాప్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఎల్లో మొసైక్ వైరస్ నివారణకు తెల్లదోమ మందు అసెటమి ప్రైడ్ లేదా థయోమేథోజైమ్ 0.2 గ్రాములు వేప నూనె 5 మి.లీ ఒక లీటరు కలిపి పిచికారి చేయాలని ఆకు మచ్చ తెగులు నివారణకు మాన్కోజెబ్ 2.5 గ్రాములు మరియు సాఫ్ 2.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. తోటలు పాలిపోయినట్లు అయితే 13:0:45 ఒక కేజీ ఎకరానికి పిచికారి చేయాలని, వర్షాలు ఆగిన తర్వాత పొటాషియం సల్ఫేట్ 1 కేజీ ఎకరానికి చొప్పున రెండు సార్లు పిచికారి చేయాలని తెలియజేశారు. వరి పంటలో నీరు నిలబడకుండా కాలువలు తీసుకుని బయటకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కే.శరత్ కుమార్, షేక్ నజీర్, ఐ.బ్రాహ్మణి, ఈ.రమణయ్య, ప్రకృతి వ్యవసాయ అధికారి పి.మాధవ, రైతులు పాల్గొన్నారు.

# 73 వ జీవోను అమలు చేయాలి



**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** వ్యవసాయ కార్మికుల కొరకు గతంలో ప్రభుత్వం తీసుకొని వచ్చిన జీవో నెంబర్ 73 ను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం జిల్లాలో రబీ వరి సాగు కింద నాట్లు ప్రారంభమయ్యాయని తెలిపారు.ఈ సమయంలో వ్యవసాయ కార్మికులకు సరైన కూలీలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 73 వ జీవోను అమలు చేసే దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మస్తానయ్య, గండవరపు శ్రీనివాసరావు, రఘురామయ్య, శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ సంఘం కార్యదర్శి తంబి రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బుచ్చి మండల కమిటి అధ్యక్షులు తాటి బోయిన మస్తానయ్య, బిళ్లా రఘురామయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల భీమా సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాత వార్త :** :వ్యవసాయం సాగు చేసే రైతులు ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పంటల బీమా పథ కాన్ని పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రైతులు ఈ పంటల భీమా పథకంలో చేరితే ప్రకృతి వైపరీత్యాలు, కరువు, అకాల వర్షాలు సంభవించి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా వాతావరణ అంశాల ఆధారంగా సంబవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయాల్లో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న రైతులు , కౌలు రైతులు ఈ భీమా పథకంలో చేరేందుకు అర్హులు అన్నారు. వరి పంటకైతే 42వేలు బీమాకు గానూ రైతు కేవలం 168 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. మినుముల పంటకు ఎకరాకు 19 వేలకు గానూ 38 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. పెసర పంటకైతే ఎకరాకు 18 వేలకు గానూ 36 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. వేరుశెనగ పంటకు ఎకరాకు భీమా మొత్తం 30 వేలకు గానూ రైతుల 60 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ భీమా పథకాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు ఎంపిక చేసిన పంటలకు సంబంధిత బ్యాంక్ ప్రీమియం బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారన్నారు. ఈ పంటల భీమా పథకంలో సభ్యులైన రైతులకు దిగుబడి ఆధారిత పంట విషయంలో పంటకోత ప్రయోగం ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని పరిశీలించి బీమా పరిహారం చెల్లిస్తారన్నారు. ముఖ్యంగా రైతులు ఈ బీమా విషయంలో మధ్యవర్తులు, దళారులను నమ్మవద్దన్నారు. బీమా చేసిన పంట వివరాలను ఈ-పంటలో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో రైతులు సరిచూసుకోవాలన్నారు.

# మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ



**వరికుంటపాడు,డిసెంబర్ 2,ప్రభాతవార్త :** మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వరికుంటపా డు,దుత్తలూరు మండలాల్లోని గిరిజ నులకు రగ్గులు పంపిణీ చేశారు.ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్‌బాబు సూచనతో ట్రస్ట్ ప్రతినిధి పసుపులేటి రఘురామ్ వరికుంటపాడు మండలంలోని వరి కుంట పాడు,అంద్రవారి పల్లి,కని యంపాడు తూర్పు బోయమడుగుల గ్రామంలోని బొగ్గు బట్టీలు,తెల్లరాయి పనులు చేస్తున్న గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు.అలాగే దుత్తలూరు మండలంలోని నర్రవాడ ఎస్టీ కాలనీ వాసులకు కూడా రగ్గులను అందజేశారు.ఓ వైపు వర్షాలు కురుస్తుండడం,మరోవైపు మంచు అధికంగా పడుతుండడంతో గిరిజనులు ఇబ్బందులను గుర్తించి మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్‌బాబు తన దాతృత్వన్ని చాటుకుంటూ విలువైన రగ్గులను అందజేశారు.ఈ సందర్భంగా గిరిజనులు ట్రస్ట్ చైర్మన్ మద్దినేని అశోక్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు రవికుమార్,నాయబ్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేయాలి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త** : పూర్వ ప్రాథమిక పాఠశాల వి ద్యార్థులకు విద్యాబుద్ధులు అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించేలా అంగన్‌వాడీ టీచర్లు చొరవ తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం ఎఫ్ఈసీ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్ప కుండా గర్భవతులకు, బాలింతలకు అందజేసి దీనిపై వారికి అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఆయన ఆ ప్రాంతంలో దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో అయ్యప్పలకు నిత్యాన్న ప్రసాద వితరణ




**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త :** గత నెల 6 వతేది నుండి బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీదేవిభూదేవి సమేత వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో అయ్యప్పస్వాములకు నిత్యాన్న ప్రసాద వితరణ జరుగుతోంది. ఈ కార్యక్రమానికి నారాయణస్వామి,బాలుస్వామి శ్రీకారం చుట్టారు. నిత్యం అనేక మంది దాతలు స్వామికి భిక్షపెట్టేందుకు ముందుకు వస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో పెద్దఎత్తున అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ జరుగుతోంది. 10116 రూపాయాలు చెల్లించిన వారి పేరుతో అయ్యప్పలకు ఆరోజు పూర్తి స్థాయిలో ఆదాతల పేరుతో అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. 6116 రూపాయాలు చెల్లించిస్తే మరొకర్ని కలుపుకొని అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుంది.నిత్యం వేణుగోపాలస్వామి వారి సన్నిధి అయ్యప్పస్వాములతో కళకళలాడుతు కనిపిస్తుంది. అయ్యప్పలందరు నారాయణస్వామిని,బాలు స్వామిని అభినందిస్తున్నారు.భిక్షదాతలుగా ముందకు వచ్చి అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని స్వాములు పిలుపునిస్తున్నారు.

## విద్యుత్ ఘాతానికి గేదే మృతి

**వరికుంటపాడు,డిసెంబర్ 2,ప్రభాతవార్త :** విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని రామాలయం వద్ద సోమవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు వరికుంటపాడు గ్రామానికి చెందిన దాసరి రమణమ్మ కు చెందిన గేదేలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే రోజువారిగానే సోమవారం కూడా గేదేలు మేత కోసం అడవి వెళ్ళి సాయంత్రం తిరిగివ చ్చాయి .అయితే అందులో ఓ గేదే ఇంటికి రాకపోవడంతో



చుట్టు ప్రక్కల గాలించగా స్థానిక రామాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడి ఉండడం గమనించారు.పరిశీలించగా ఆ గేదే విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినది గుర్తించారు.ఈ ట్రాన్స్‌ఫార్మర్ కు చుట్టూ ఎలాంటి కంచె లేక పోవడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోతున్నారు.తనకు జీవనాధారం అయిన గేదే మృతి చెందడంతో యజమానురాలు బోరున విలపిస్తుంది. అధికారులు స్పందించి ముందు ముందు ప్రమాదాలు జరగకుండ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఫారెస్ట్ భూములు, మేత పోరంబోకుల రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి



**బిట్రగుంట,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** బోగోలు మండలం అక్క రాజు వారి కండ్రిక గ్రామ సర్వే నెంబర్లు 257,260 సర్వే నెంబర్లలో అటవీ భూములు,మేత పోరంబోకుల అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని గ్రామస్తులు సోమవారం ప్రజా పరిష్కార వేదిక ద్వారా తహసిల్దార్ సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.గతంలో అక్కరాజు వారి కండ్రిక లో 1990 సంవత్సరంలో తెలుగు గంగ కాలువ నిమిత్తం ప్రభుత్వం 125 ఎకరాలు అప్పగించిం దన్నారు .1992 వ సంవత్సరంలో కొంత భాగం ఫారెస్ట్ డిపార్టె మెంట్ వారు ఈ భాగాన్ని గెజిట్లో ఫారెస్ట్ ఎక్స్టెన్షన్ బ్లాక్ గా ఉంచారన్నారు.ఈ ఖాళీగా ఉన్న భూమిని కొందరు ఆక్రమిస్తే 2009,2016 సంవత్సరాలలో ఈ విషయమై ఆందోళన చేసిజిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు కాగా అప్పటి తాసిల్దార్లు విచారణ జరిపి వీటిని ఆక్రమించవద్దని హెచ్చరించినప్పటికీ వీరి ఆగడాలు శృతిమించడంతో పోలీస్ స్టేషన్లో కూడా కేసులు నమోదైన అన్నారు.మా గ్రామం అంతా ఇనాం భైమైనప్పటికీ 257,260 సర్వే నంబర్లలో సబ్ డివిజన్ చేసి రిజిస్ట్రేషన్ చేసి పాసుబుక్కులు పొంది వన్ బి లో కూడా నమోదు చేశారన్నారు.ఈ విషయమై 2002వ సంవత్సరం నుండి మేము పోరాడుతున్నప్పటికీ అటవీ భూమిని రక్షించుకోలేకపోయామన్నారు.దీనివల్ల మాకు పశువులు మేపుకునేందుకు ఇబ్బందికరంగా ఉందన్నారు.తక్షణమే స్పందించి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు పొందిన పాసుబుక్ లను రద్దు,1బి లో పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారు అవినితి పత్రంలో పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న సాయిబాబా గుడి సమీపంలో అండర్ బ్రిడ్జి వద్ద సుమారు 50 సంవత్సరాలు వయస్సు కలిగిన పురుషుడు మృతిచెంది ఉన్నాడు. జీన్స్ చొక్కా ధరించి ఉన్నాడని, ఎవరైనా ఇతని ఆచూకీ తెలిస్తే కోవూరు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ఈ సందర్భంగా తెలియజేశారు.

## చిన్నారుల బరువు, ఎత్తు యాప్‌లో నమోదు చేయాలి

**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లు చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించినప్పుడే ఈ కేంద్రాల లక్ష్యం పూర్తిగా నెరవేరుతుందని కోవూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి నెల 10వ తేది లోగా ప్రతి చిన్నారి యొక్క ఎత్తు, బరువును తూచి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ



కేంద్రాల పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## ఇదే మెనూను అమలు చేయాలి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎస్కే షాహిన సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. సోమవారం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం వెజిటబుల్ బిర్యాని, గోంగూర పచ్చడి, కోడిగుడ్డు పులుసు, చిక్కీ విద్యార్థులకు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ భోజనం రుచి చూసి నాణ్యతగా ఉందని, ఇదే మెనూను అమలు చేసేలా ఏజెన్సీలు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, విద్యాకమిటీ వైస్ చైర్మన్ దేవసేన, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వేదింపుల కేసులో వ్యక్తిపై కేసు నమోదు



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** స్థానికంగా ఒక మైనర్ బాలికను నిత్యం వేధిస్తూ లైంగిక వేదింపులకు సైతం పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన నల్లబోతుల లక్ష్మీనారాయణ అనే వ్యక్తి 9 సంవత్సరాల బాలికను వేదించడంతో పాటు లైంగిక వేదింపులకు కూడా పాల్పడినట్టు ఫిర్యాదు అందుకున్నామని విచారణ చేపట్టిన అనంతరం అదుపులోకి తీసుకున్నామని వివిధ సెక్షన్‌లతో పాటు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## నేడు ఉచిత ట్రై సైకిల్ పంపిణీ



**కొడవలూరు(విడవలూరు), డిసెంబర్ 2, ప్రభాతవార్త :** మండలంలో దివ్యాంగులకు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని , వీటి వలన అనేక నష్టాలు ఉన్నాయని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సైబర్ క్రైం , మాదకద్రవ్యాల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. దీని పట్ల యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం క్షీణిస్తాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తి తమ శరీరంపై అదుపు కోల్పోతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మాదకద్రవ్యాలు వినియోగించినా, అమ్మినా, కలిగి ఉన్నా ఆ వ్యక్తులను చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల్లో బాధితులు కాకుండా యువత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ద్విచక్ర వాహనం నిడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్‌లు పలు సూచనలు చేశారు.

## వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నిర్వాకమే నేటి విద్యుత్ చార్జీలు



**వింజమూరు,డిసెంబర్2,ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వాకమే నేటి విద్యుత్ చార్జీల పెంపుకు కారణమని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వింజమూరులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వంలో నవరత్నాలతో ప్రజలను మభ్యపెట్టి చీకటి ఒప్పందాలతో కమీషన్ల కోసం ఎడాపెడా విద్యుత్ ఒప్పందాలు చేసుకొని నేడు రాష్ట్ర ప్రజలకు విద్యుత్ సరఫరాలో తీరని ద్రోహం చేశాడన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలైనప్పటికీ సూపర్ 6 పథకాలను అందించాలనే సంకల్పంతో ఒక్కొక్కటిగా చేసుకువస్తుందన్నారు. 2023లో వైసిపి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల ప్రకారం నేడు విద్యుత్ చార్జీలు పెరిగాయే తప్ప ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 3వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని రెండు సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టి రెండు సంవత్సరాల తర్వాత 250రూపాయల వంతున రెండుసార్లు పెంచి ప్రజలను మోసం చేసిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. అలాంటివారు ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిపక్ష పార్టీ పాలుపంచుకోవాలని తప్పుచేస్తే ఎత్తిచూపవచ్చే తప్ప ఇలాంటి అసత్య ప్రచారాలను చేయరాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గురజాల వెంకటరమణయ్య, తెలుగుయువత నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురజాలవాసునాయుడు, యువ నాయకులు చావా మహేంద్ర, ప్రసాద్, కొండపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఇతరనాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంపాలైన అంగన్‌వాడి వర్కర్ కోటమ్మకు ఆర్థికసాయం

**జలదంకి,డిశంబర్2,ప్రభాతవార్త :** జలదంకి పంచాయతి పరిధిలోని నెహ్రూనగర్ గిరిజన కాలని అంగన్‌వాడి వర్కర్ తేరు కోటమ్మకు ఐసిడిఎస్ జలదంకి సెక్టార్ అంగన్‌వాడి సూపర్‌వైజర్ హైమావతి అంగన్‌వాడి వర్కర్‌ల్లు సోమవారం ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కోటమ్మ ఇటీవల అనారోగ్యం బారీనపడి మంచంపట్టింది.దీంతో ఆమె కుటుంభంపూటగడవడమే కష్టంగ మారినతరుణంలో తోటివర్కర్లుతో సూపర్‌డైజర్ హైమావతి బాదితురాలి నివాసానికి వెళ్ళి పలకరించి పరామర్శించారు.ఆరోగ్యపరిస్థితులను గూర్చి అడిగితెలుసుకున్నారు.ధైర్యంగవుండాలని సూసించారు. కష్టకాలంలో మనోనిబ్బరంతో వుండాలని చెప్పారు.డాక్టర్ సూచించిన విధంగ మందులు వాడుతూ క్రమశిక్షణ పాటిస్తే తప్పక కోలుకుంటావని భుజంతట్టారు.ఐసిడిఎస్ వింజమూరు సిడిపిఒ పద్మజాకుమారి సూచనల మేరకు వారు తగువిదంగ స్పందించారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**గుడ్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలంలో తుఫాన్ వర్షాలకు ప్రభావితమైన పంట పొలాలను మండల వ్యవసాయాధికారి బి. రవికుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కేవీకే ఎస్ఎంఎస్ ఐ.వెంకటేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు కందుకూరు పి.అనసూయ పాల్గొని మాట్లాడుతూ పంట నష్టం కాకుండా అధిక వర్షపు నీరు నిల్వ కుండా బయటకు పంపించే విధంగా మురుగు కాలువ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట దెబ్బతినకుండా 19:19:19 5 గ్రాములు లీటరు నీటికి వాడి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం అక్కడక్కడ ఆకుముడత ఉంది కాబట్టి రైతులు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు లేదా క్లోరానిట్రీప్రోల్ 60 మిల్లీ లీటర్ల ఎకరానికి వాడాలన్నారు. ప్రస్తుతం చలి వాతావరణం ప్రారంభం అయిందని, కాబట్టి అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉందని, కావున దాని నివారణకు ట్రైయిసైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఐసోప్రోథయోలిన్ 300 మిల్లీ లీటర్ల ఎకరానికి వాడి సమర్థవంతంగా నివారించుకోవాలని సూచించారు. గ్రామ ఉద్యాన సహాయకులు జి.వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

## 16న సింహపురి యునైటెడ్ క్యారల్స్



**నెల్లూరు,డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య :** క్రీస్తు జనన సందేశాన్ని పాటల ద్వారా వివరించే సింహపురి యునైటెడ్ క్యారల్స్‌ను ఈనెల 16న నిర్వహించనున్నామని సింహపురి అసోసియేట్స్ ఇన్ క్రైస్ట్ సంస్థ చైర్మన్ గు ర్రం అనుణకుమార్ తెలిపారు. నగరంలోని స్థానిక వీఆర్‌సి సెంటర్‌లోని బాపిస్ట్ చర్చి డౌనీహాల్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 10వ సారి నగరంలోని అన్నీ సంఘాలు కలిసి నిర్వహిస్తున్న యునైటెడ్ క్యారల్స్ 16వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఎబిఎం కాంపౌండ్ నుండి ప్రారంభమౌతుందన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందన్నారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాని విజయంతం చేయా ్యలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రెవ డెవిడ్ దయాసాగర్, సంగీత దర్శకులు బల్లీ శ్యాంసన్, సభ్యులు విద్యధర్ దినేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**కోవూరుడిసెంబర్ 2 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాల్కొండ పాఠశాలలో ఈనెల ఏడో తేదీ నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాన్ని విజయవ ంతం చేసేలా సమిష్టి కృషిగా చేయాల్సిన అవస రం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి తెలిపారు పాఠశాల సమావేశ మంది రంలో సోమవారం పాఠశాలలోని అన్ని తగులు సంబంధించిన ఉపాధ్యాయునులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఆహ్లాదకమైన వాతావరణంలో ఈ సమావేశాన్ని నిర్మించారు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రధానంగా ఈ సమావేశానికి తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు వేరువేరుగా పోటీలను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశాల చర్యలు తీసుకోవాలన్నారు తల్లిదండ్రులందరికి మధ్యాహ్న భోజన పథకం కూడా వారికి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు ఒక పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాలను నిర్వహించేలా సమిష్టి కృష అవసరమన్నారు

## రేషన్ షాపు ఏర్పాటు చేయాలి

**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని నెల్లూరు రోడ్డులో ఉన్న బీసీ కాలనీ, కావలి రోడ్డులో ఉన్న ఎస్టీ కాలనీ మంగళగిరి కాలనీలకు ఒక రేషన్ షాపు మంజూరు చేయాలంటూ కాలనీ వాసులు సోమవారం తహశీల్దార్ సుభద్రకు వినతిపత్రం అందజేశారు. తాము ప్రస్తుతం రేషన్ తెచ్చుకుంటున్న దుకాణానికి తమ కాలనీకి రెండు కిలోమీటర్ల పైనే దూరం ఉందని రేషన్ తెచ్చుకునేందుకు అత్యంత కష్టంగా ఉందని రెండు కాలనీల్లో ఉండే రేషన్ కార్డుల సంఖ్యను బట్టి తమ ప్రాంతానికి ప్రత్యేక రేషన్ దుకాణం కేటాయించాలని వినతి పత్రంలో కోరారు.

## ఇంటిపన్ను, నీటిచార్జీలను వెంటనే వసూలుచేయాలి

## కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్



**కావలి, డిసెంబర్02 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటిపరిధిలోని ఇంటిపన్ను బకాయిలు, నీటిచార్జీల వసూళ్ల చేయాలని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావ ణ్‌కుమార్ ఆదేశించారు. కావలి ము న్సిపల్ కౌన్సిల్‌సమావేశ మందిర ంలో మున్సిపాలిటిపరిధిలోని 28 సచివాలయాలకు సంబంధించిన అడ్మిన్లు, కార్యదర్శులు, ఎమినిటీస్ కార్యదర్శులతో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడారు. వెంటనే పన్నుబకాయిలు, నీళ్లచార్జీలను వసూలు చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శించవద్దన్నారు.

## డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీపోటీలు



**కావలి, డిసెంబర్02 ప్రభాతవార్త :** కావలి మద్దూరుపాడులోని డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడామైదానంలో 2వరాష్ట్రస్థాయి మీనీ సబ్‌జూనియర్ (అండర్12) బాల, బాలికల ఛాంపియన్‌షిప్ పోటీలు సోమ వారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడారు. పోటీల నిర్వహణకు, కళాశాల యాజమాన్యం సహకరిస్తుందన్నారు. సీనియర్ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వేదికగా తమకళాశాల క్రీడామైదానాన్ని ఉపయోగించుకోవచ్చునన్నారు. అనంతరం విజేతలకు పథకాలు, ప్రశంసాపత్రాలు, బహుమతులు అందచేసి అభినందించారు.

**విజేతలు వీరే...**కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించిన పోటీలలో బాలుర విభాగంలో కర్నూలు, సత్యసాయి, నెల్లూరుజిల్లాల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు దక్కించుకున్నాయి. అలాగే, బాలికల విభాగంలో కర్నూలు, సత్యసాయి, కృష్ణాజిల్లా జట్లు మొదటి, రెండవ, మూడవస్థానాల్లో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రామాంజనేయులు, ఫిజికల్ డైరక్టర్ మురళి, వివిధ జిల్లాలకు చెందిన రగ్బీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైలు లో నుంచి వ్యక్తి జారి పడి మృతి



**బిట్రగుంట,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లూరు రోడ్ -తలమంచి రైల్వే స్టేషన్ ల మధ్య మూడవ ట్రైన్ ట్రాక్ లో కెఎమ్ నెం:192/16-15 పోస్టుల మధ్య,సుమారు 25-30 సంవత్సరాల వయస్సు కలిగిన మగ వ్యక్తి రైలు నుండి జారిపడి మరణించడం జరిగింది.ఈ వ్యక్తి వద్ద విజయవాడ -తిరుపతి టికెట్ ఉన్నది,ఈ వ్యక్తి తెలుపు గోధుమ రంగు చెక్స్ డిజైన్ కలిగిన నిండు చేతుల చొక్క,నల్లని జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు.అతని వద్ద అభించిన ఐడి కార్డు లో అశోకన్ సరన్‌రాజ్ అను పేరు కలదు.మృతుని ఆచూకీ తెలసిన వారు కాకలి జిఆర్పి ఎస్సై గారిని సంప్రదించగలరు ఫోన్ నెం:9440627648.కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర పురోగతిలో టాటా మోటార్స్ బాగస్వామ్యం

**నెల్లూరు,డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య :** ఇటీవల రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధిలో తమ సంస్థ వాహనాలు పాలుపంచుకోవటం తో తాము బాగస్వాములం అవటం జరిగిందని, ఇది తమకెంతో గర్వకారణమని టాటా మోటార్స్‌ట్రక్స్ ఉపాధ్యక్షులు,బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ పేర్కొన్నారు. సోమవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో వేగవంతమైన మౌళిక సదుపాయాలు, సిమెంట్ , నిర్మాణ రంగం, పారిశ్రామిక రంగాలకు తమ సంస్థ సమర్థవంతమైన కార్గో వాహనాలను అందించటం ద్వారా సకాలంలో వారి వారి పనులు అయ్యేలా చూడజం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న డిమాండ్‌ను తమ విశ్వసనీయమైన ట్రక్కులు ఇంధన, దృఢమైన సామర్యాదాలతో అందరి మన్నలను పొందటం జరిగిందన్నారు. తమ సంస్థ సంపూర్ణ సేవా 2.0 ద్వారా వినియోగదారులకు, వాహన దారులకు సంపూర్ణ మద్దతు ఇవ్వటం జరుగుతుందన్నారు. టాటా మెటార్స్ వినియోగదారుల అవసరాలపై విస్తృతమైన పరిశోధనలు చేసిందన్నారు.రోడ్డు వర్కులు, లాజిస్టిక్స్, సిమెంట్ వంటి రంగాలకు అనువైన ట్రక్కులుగా ఉండే విధంగా సిగ్నా4830, సిగ్నా4830టికే, సిగ్నా 4225టి, సిగ్నా 5530ఎస్,ప్రైమా 3530, ప్రైమా2830టిక వంటి మోడల్స్‌ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. రాష్ట్రంలో 80 సర్వీస్ టచ్‌పాయింట్స్‌తో వినియోగదారులకు అందుబాటు లోఉంటున్నామన్నారు. అత్యంత విశ్వసనీయమైన సర్వీసులు టాటా సొంతమన్నారు. అందరూ తమను ఆదరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వీటిలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమా ణాలు తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక డీఈ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్‌కు సంబంధించి ఐదు మండలాల్లో 79 అంగన్‌వాడీ కేంద్రాలకు టాయిలెట్ నిర్మాణానికి పనులు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క దానికి రూ.36 వేలు వ్యయం అవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 79 అంగన్‌వాడీ కేంద్రాల్లో 8 కి స్థలం లేక పనులు ప్రారంభం కాలేదని, 71 పనులు ప్రారంభం కాగా.. అందులో 60 వాటికి సంబంధిత పంచాయతీల నుంచి పత్రాలు వచ్చాయని, 11 వాటికి రావాలన్నారు. ప్రస్తుతం 56 అంగన్‌వాడీ కేంద్రాల్లో పనులు జరుగుతున్నాయని, 24 కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మాణం పూర్తికావడం జరిగిందన్నారు. అదేవిధంగా 46 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక్కొక్క దానికి 17 వేలు చొప్పున మంచినీటి పైప్‌లైన్ కోసం మంజూరు అయ్యాయని, 31 కేంద్రాలకు పంచాయతీ నుంచి పత్రాలు వచ్చాయని అందులో 6 పూర్తి కావడం జరిగిందని, 15 పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. చేపట్టే నిర్మాణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత ఏఈలు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు చైతన్య, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి- ఎంపీడీఓ

**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలో అర్హులైన కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. రేషన్ కార్డు కలిగి ఉండి అర్హులైన వారు పెన్షన్ అప్లైకి అవకాశం ఉందన్నారు. వచ్చిన పెన్షన్ దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి అందజేస్తామన్నారు. భర్త చనిపోయిన మరుసటి నెలలో భార్యకు వితంతు పింఛన్ వచ్చేలా సంబంధికులు పెన్షన్‌కు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

## బొల్లినేనికి పుత్రవియోగం...పలువురు నేతలు దిగ్భ్రాంతి



**కలిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు రైతుసంఘ ఉపాధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని రామారావుకు మారుడు బొల్లినేని సురేంద్ర (28) ఆదివారం మద్రాసులో మృతిచెందాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. సురేంద్ర చిన్న వయస్సు నుండే టిడిపిలో చురుకైన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. టిడిపి సోషల్ మీడియి కార్యకర్తగా, యన్టీయార్, బాలక్రిష్ణ వీరాభిమానిగా పేరుతెచ్చుకున్నాడు. తండ్రిబాటలోనే సురేంద్రకూడా పార్టీపట్ల అంకితభావంతో పనిచేయడంతో ఈయన పనితనం మెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌ల వద్ద మన్ననలు అందుకు న్నారు. సురేంద్ర మృతిపట్ల పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్లసురేష్ సురేంద్ర మృతి పట్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .పార్టీలో చురుకైన యువకుడు ఇలా మృతిచెందడం తననెంతో బాదించిందని విచారం వ్యక్తం చేశారు. తనసోదరుడు టిడిపిపార్లమెంట్ రైతుసంఘ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావు కుమారుడు ,బొల్లినేని సురేంద్ర ఆకస్మిక మరణం తననెంతో కలసి వేసిందంటూ టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు,ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు విచారం వ్యక్తపరిచారు. సురేంద్రమృతి తననెంతో కలసి వేసిం ద న్నారు.సురేంద్ర మృతి తమనెంతో కలసి వేసిందని కలిగిరి మండల టిడిపి నాయకులు విచారం వ్యక్తంచేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధికసహాయం



**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఎస్‌పిఎస్ఆర్ జిల్లా దేవాంగ సంఘం వారు అంతిమయాత్ర పథకం ద్వారా బుచ్చిరెడ్డిపాళెం దేవాంగ సంఘం వారి నేతృత్వంలో ఇటీవల మృతి చెందిన దేవంగ సంఘం చేనేత కార్మికుడు కొలమల మురళీ కుటుంబానికి నెల్లూరు దేవాంగ సంఘం వారు 5 వేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో దేవంగం సంఘం నాయకులు యారాసి రామారావు, తాళ్ళ నరసింహస్వామి, పముజుల ప్రతాప్, పన్నింసుబ్బారావు, పడవలఅంజయ్య,పముజుల ఉమామహేశ్వరరావు,పముజుల సుబ్బయ్య,కొలమల వెంకటేశ్వర్లు,గుంటూరు గిరి, వేనేటిసుబ్రమణ్యం,దోనిపర్తి రమణ , గుంటూరు ప్రసాద్, కన్న సుబ్బరాయుడు, బోనిగిరి మోహన్ పాల్గోన్నారు.

## జీవో నెంబర్ 73 అమలు చేయాలి



**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** :వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ సీజన్‌లో కూలీల పెంపు కొరకు జీవో నెంబర్ 73ను తప్పక అమలు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి. విజయ్‌కుమార్ , పెద్దబ్బయ్యలు తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న గ్రామాల్లో వ్యవసాయం నమ్ముకుని జీవనం సాగిస్తున్న వ్యవసాయ కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బెంగాల్, బీహార్ రాష్ట్రాల నుంచి వలస కార్మికులు రావడంతో స్థానికంగా ఉన్న కూలీలకు సంవత్సరం మొత్తం మీద 30 రోజులు కూడా పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ పనులు దొరికినా కనీస గిట్టుబాటు కూలీ రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం కోసం ప్రతి ఆరునెలలకు ఒక సారి జీవో విడుదల చేస్తుందని, ఈ సంవత్సరం కూడా జీవో నెంబర్ 73ను విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం కూలీలు ఆరు గంటలు నారు వేత పని చేస్తే కూలీకి ఒక జోన్‌లో రూ. 443 లు ఇవ్వాలని, రెండవ జోన్‌లో అయితే 439 రూపాయాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. నేతలు బుజ్జయ్య, జానకిరామయ్య, రమేష్ , మల్లికార్జున రెడ్డి, పోలమ్మ, లీలమ్మ, శేషయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## చేనేత హస్తకళా మేళాకు విశేష స్పందన



**నెల్లూరు,డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య** కళా సంస్కృతి ఆద్వర్యంలో గతకొద్ది రోజులుగా నగరంలోని స్దానిక మినిబైపాస్‌లోని పరమేశ్వరి,మహేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న చేనేత హస్త కళా మేళాకు సింహపురీయుల నుండి విశేష స్పందన లబిస్తుందని నిర్వాహకులు లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం స్దానిక మేళాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా తమ చేనేత హస్తకళా మేళాను రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో , ప్రముఖ నగరాల్లో నిర్వహించటం జరిగిందన్నారు. నగర వాసులు తమ హస్తకళా మేళాను విశేషంగా ఆదరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శనలో గద్వాల్, చీరాల డ్రస్ మెటీరియల్, హర్యానా బెడ్ షీట్, జైపూర్ టాప్స్ అండ్ లెగిన్స్, కొండపల్లి బోమ్మలు ,పోచంపల్లి బెడ్‌షీట్స్,కలంకారీ, లుంగీలు, ఇఇటేషన్ జ్యూయలరీ, మరియు వారీస్, శాదీ వస్త్రాలు, మంగళగిరి చేనేతతలు, వరంగల్ టవల్స్, తినుబండారాలు, గృహోపకరనాలు, వంటిని ప్రధాన ఆకర్షనగా నిలిస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను 50కి పైగా ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 4వ తేదీ వరకు ఈ హస్తకళా మేలా కొనసాగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటామని, జిల్లా వా సులు అందరూ ఈ మేళాను సందర్శించి తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల తహసిల్దారుగా మురళి బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల డిసెంబర్ 2 ప్రభావార్త** చేజర్ల మండల నూతన తహసిల్దారుగా బి. మురళీ తాహసిల్దారు కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇందుకూరుపేట డిప్యూటి తహసిల్దారుగా ఉన్న మురళీ పదోన్నతిపై చేజర్ల తహసిల్దారుగా నియమితు లైయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కాలువ పూడిపోయింది..

### - అధికారులూ స్పందించండి





**కోవూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని తూర్పు అరుంధతివాడలో పంట కాలువ పూర్తిగా పూడిపోవడంతో వర్షపునీరు పోక ఈ కాలనీలో ఉన్న రహదారులన్నీ వర్షపునీటితో జలమయమయ్యాయని ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు జి. గోవర్ధన్, బి. శ్రీను, జి. ఆనంద్‌లు సోమవారం ఎంపీడీవో శ్రీ హరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంట కాలువకు పూడిక తీయకపోవడంతో వర్షపు నీరంతా ఆ కాలువ గుండా ప్రవహించక వెనుతిరిగి తమ కాలనీలోని రహదారులన్నీ వర్షపునీటితో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన కాలువ పూడిక తీయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మస్తానమ్మ, లక్ష్మమ్మ, జయమ్మలు ఉన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన బూదళ్ళ రాఘవరెడ్డి



**చేజర్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త** చేజర్ల మండల నూతన ఎస్ఐగా బాద్యతలు స్వీకరించిన తిరుమల రావును చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బూదళ్ళ వీర రాఘవరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువతో సత్కరించారు.

## ఆర్టీసీ సమీక్షా సమావేశంలో సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల కొలువు ధీరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పాలకవర్గం చైర్మన్ కొనకళ్ల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ లోని ఉద్యోగుల ప్రయోజనాలు, వివిధ సమస్యలపై చర్చించారు. ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కడప చైర్మన్ పూలనాగరాజు,విజయవాడరెడ్డి అప్పలనాయుడు, విజయనగరం దొన్ను దొరలతోపాటు నాలుగు రిజియన్లఈడీలు,శాఖఅధికారులు,డైరక్టర్లు పాల్గొన్నారు.

## చలంచర్ల గ్రామంలో అక్రమమద్యం విక్రయాలపై దాడులు

**కావలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలం చలంచర్ల గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నవారిపై సోమవారం కావలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, పోలీసుసిబ్బంది ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కొమరా రమణమ్మ వద్దఉన్న 11 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పిఅండ్ఈయస్ఐ యం.దేవిక, పోలీసుసిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

## సంగం బ్యారేజి నుండి వరద నీరు విడుదల



**సంగం డిసెంబర్ 2 ప్రభాతవార్త** సంగం బ్యారేజి నుండి దిగువ ప్రాంతనికి 5 వేల క్యూసిక్కుల నీటిని విదుల చేసినట్లు తహసిల్దారు సోమ్లానాయక్, సిఐ వేమారెడ్డి తెలిపారు. పెన్నా పరివాహ ప్రాంతాలను అప్రమత్తం చేసినట్లు వారు తెలిపారు. చేపలు పట్టేవారు, పశువులకాపర్లు పెన్నానదిలోకి వెళ్ళ కూడదని వారు హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు.

## ఫోటో గ్రఫీలో హెచ్ఎంకు అవార్డు




**లింగసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త** 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు ఇండియన్ ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటో గ్రఫీ అకాడమి ఆఫ్ ఇండియా సంయుక్తంగా నవంబర్ 2024నెలలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగిలిచర్ల ప్రధానోపాధ్యాయులు కే.సూర్య ప్రకాశరావు అద్భుత ప్రతిభ కనపరిచారు. సూర్య ప్రకాష్‌రావు అద్భుత ప్రతిభ కనపరిచారు. సూర్య ప్రకాష్‌రావు ఫోటోగ్రఫీలో ప్రతిభను గుర్తించి బంగారు పతకం, ప్రముఖ ఛాయాచిత్రకారిణి లేటు చిత్రాంగడ శర్మ మెమోరియల్ అవార్డు నగదు బహుమతి లభించింది. ఈ అవార్డును ఆచార్య నాగార్జున యూనవర్సటీ గుంటూరులో నవంబర్ 30న జరిగిన అవార్డు ఫంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ కే.రామ మోహన్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌యు వైస్ కౌన్సిలర్ ప్రొఫెసర్ కే.గంగాధరరావు, ఏఎన్‌యు కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్ కుమార్, హెడ్ డిపార్టుమెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డాక్టర్ జే.మధుబాబు, ఐపీసీ డిజిటల్ ఫోటో జర్నలిజం విభాగం చైర్మన్ తుమ్మా శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. పలువురు మిత్రులు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాశరావును అభినందించారు.

## డాక్టర్ పెద్దపూడి విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

### - టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**కందుకూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ కోఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా డాక్టర్ పెద్దపూడి విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తాడేపల్లిలోని మాల కార్పొరేషన్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అంబేద్కర్ ప్రతిమను అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ ద్వారా పేద ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు మంచిపేరు తీసుకుని వచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని చైర్మన్ విజయ్‌కుమార్‌ను కోరినట్లు మోషే వెల్లడించారు. స్పందించిన చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలు అందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారని మోషే మీడియాకు తెలియజేశారు. చైర్మన్‌ను కలిసిన వారిలో బిల్లా గ్రూప్ ఆఫ్ బిజినెస్ అధ్యక్షులు సాయి కృష్ణ నాయుడు, రావినూతల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పండలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**ఉలవపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలో తుఫాన్‌వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయాధికారి బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఎస్ ఐ.వెంకటేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ మాట్లాడుతూ పంట నష్టం కాకుండా అధిక వర్షపు నీరు నిల్వ కుండా బయటకు పంపించే విధంగా మురుగు కాలువ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట దెబ్బతినకుండా 19:19:19 5 గ్రాములు లీటరు నీటికి వాడి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం అక్కడక్కడ ఆకుముడత ఉంది కాబట్టి రైతులు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు లేదా క్లోరానిట్రీప్రోల్ 60 మిల్లీ లీటర్ల ఎకరానికి వాడాలన్నారు. ప్రస్తుతం చలి వాతావరణం ప్రారంభం అయిందని, కాబట్టి అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉందని, కావున దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఐసోప్రోథయోలిన్ 300 మిల్లీ లీటర్ల ఎకరానికి వాడి సమర్ధవంతంగా నివారించుకోవాలని సూచించారు. గ్రామ ఉద్యాన సహాయకులు ఎం.యోగేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ అభివృద్ధి నూతన కమిటీ నియామకం

**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(పెద్దాసుపత్రి) డవలప్‌మెంట్ సొసైటీ(హెచ్ఎస్) నతన కమిటీని సోమవారం ప్రకటించారు. ఈ కమిటీని కలెక్టర్ ఆమోదించారు. కమిటీలో ఐదు మంది సభ్యులుంటారు. వారిలో గతంలో పని చేసిన బుజబుజ నెల్లూరుకి చెందిన వీరబ్రహ్మారెడ్డి, మదపర్తి శ్రీనివాసులు ఉన్నారు. పొదుపు గ్రూపుకి చెందిన అబిదా సుల్తానాను నగరానికి చెందిన దారా మల్లిఖార్జునను కమిటీలోకి తీసుకున్నారు. కూటమి తరుపున భారతీయ జనతా పార్టీకి చెందిన మొగరాల సురేష్‌ను కూడా కమిటీలోకి తీసుకున్నారు. వీరందరూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. త్వరలోనే వీరితో ఒకరిని కో ఆర్డినేటర్‌గా నియమించే అవకాశం ఉంది.

## డేటాఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచిత శిక్షణ

**కావలిరూరల్, డిసెంబర్02 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధివారి ఆధ్వర్యంలో విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్‌నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఈ నెల 4వతేదీనుండి ఎటువంటి ప్రవేశరుసుము లేకుండా ఉచితంగా శిక్షణనివ్వడం జరుగుతుంది. స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్ మరియు ఉద్యోగ అవకాశాలుకూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క శిక్షణాకాలపరిమితి 3నెలలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో చేరబోవు విద్యార్ధులకు కనీసవయస్సు 18 సంవత్సరాలు గరిష్టవయస్సు 35 సంవత్సరాలలోపు ఉండవలెనని తెలియచేశారు. వీరియొక్క విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉండవలెనన్నారు. కనీస విద్యార్హత 10వ తరగతి తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని తెలియచేశారు. ఈ యొక్క శిక్షణ రిజిస్ట్రేషన్ చేసుకునేవారు క్రింది సెల్‌నెంబర్‌ను 630 1543185 సంప్రదించగలరని తెలియచేశారు.

## ప్రధానమంత్రి వాస్ యోజన గృహాలకు దరఖాస్తులు చేసుకోండి

**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఉదయగిరి సీతారాంపురం మండలాలకు పక్కా గృహాల కోసం నిరుపేదల దరఖాస్తులు చేసుకున్నట్లు హౌసింగ్ ఏఈ రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన ఉదయగిరిలో హౌసింగ్ కార్యాలయంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు సీతారాంపురంలో 443 అప్లికేషన్ వచ్చినట్లు ఆయన అన్నారు. 447 దరఖాస్తులు అందజేశారన్నారు. దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

## హాస్పిటల్‌లో ఉన్న వ్యక్తికి పింఛన్ అందజేత



ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలపురం ఎస్టీ కాలనీకి చెందిన రాగిపాటి పోలమ్మ హార్ట్ ఆపరేషన్ చేపించుకుని ఎనల్ హాస్పిటల్ నందు ఉండగా సోమవారం పెన్షన్‌కి చివరి రోజు కావడంతో తిరుమలాపురం సచివాలయం ఏఎన్ఎం ఎల్ల ఈశ్వరమ్మ నెల్లూరుకి వెళ్లి హాస్పిటల్ నందు ఉన్న వ్యక్తికి పెన్షన్ అందించడం జరిగిందని ఆమెను అభినందించారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

**విడవలూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండల కేంద్రం యలగాలమ్మ గుంట మీద వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వభూలింగేశ్వరస్వామి కి సోమవారం సందర్భంగా విశేష పూజ నిర్వహించారు. స్వామివారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం పూలఅలంకరణ అలంకరించడంతో స్వామివారు భక్తులకు పరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. దీంతో భక్తులు ఇతర గ్రామాల నుండి వందల సంఖ్యలో స్వామివారి అలంకరణ చూసి తిలకించిపోయారు. అనంతరం భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు, భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## వరద ప్రవాహంలో చిక్కుకున్న ఆరుగురిని కాపాడిన అధికారులు

### పోలీస్ ఫైర్ రెవిన్యూ శాఖలకు ప్రశంసల వెల్లువ



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త** వరదనీడి ప్రవాహంలో చిక్కుకున్న ఆరుగురు పశువుల కాపులను కాపాడిన పోలీస్ రెవెన్యూ ఫైర్ శాఖల అధికారులు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామానికి చెందిన ఆరుగురు





పశువుల కాపర్లు యధావిధిగా సోమవారం పశువుల తోలుకొని పెన్నా నది అవతల గట్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో సాయంత్రం పెన్నా నదికి నీది ప్రవాహం రావడంతో ముందుగా పశువులను అవతల గట్టుకు వదిలివేశారు తీరా ఈ ఆరుగురు యువతల గట్టుకు రావాలని చూస్తే పెన్నా నదికి వరద ఉధృతిఎక్కువైంది ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి ఎస్సై రంగనాథ్ గౌడ్ తహసిల్దార్ నిర్మలానంద బాబాలు హుటాహుటినసంఘటనా స్థలానికి చేరుకున్నారు వెంటనే ఫైర్ సిబ్బందితో మాట్లాడి బోటు తెప్పించే ఏర్పాటు చేశారు ఫైర్ సిబ్బంది ప్రత్యేకంగా చొరవ తీసుకొని అవతల గట్టులో ఉన్న ఎం నవీన్ సిహెచ్ కన్నమ్మ సిహెచ్ పోలయ్య కే గోవిందు కే గణేషు కె వెంకట రమణ పడవలో సురక్షితంగా తీసుకువచ్చారు దీంతో జువెపాలెం గ్రామస్తులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు తమ వారిని సురక్షితంగా తీసుకువచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలియజేశారు ఈ సందర్భంగా కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి..ఎస్సై రంగనాథ్ గౌడ్లను రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో లెగుంటపాడు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు హరికృష్ణ కోవూరు పోలీసులు ఉన్నారు

## ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలు

**పొదలకూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** పొదలకూరు మండలంలో 2300 ఎకరాలతో వరినాట్లును వేసియున్నారని అలాగే 8000 ఎకరాలకు సరిపడా నారు మడులు, 544 ఎకరాలలో మినుము, పెసర, కంది పంటలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఏ. వాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో పొలాలలో నీరు నిలిచి ఉన్నాయని ఆ నీటిని మొత్తం బయటకు తీసివేయాల్సిందిగా తెలిపారు. ప్రస్తుతం వరి నారు మడులలో నిలిచివున్న నీటిని బయటకు తీసివేసి ఐదు సెంట్ల నారుమడికి 1 కేజీ యూనియాని చట్టుకోవాలన్నారు. వరి నాట్లును వేసిఉన్న పొలాలతో నీటిని మొత్తం బయటకు తీసివేసి 20:20:0:13ను 25 కేజీలు అలాగే యూరియా 20 కేజీలు ఎకరాకు చల్లుకోవాల్సిందిగా తెలిపారు. మినుము, పెసర పంటలలో నీటిని తీసివేసి పొలాలలో గనుక పొగాకు లద్దె పురుగు లేదా శనగ పచ్చ పురుగు కనిపించినట్లయితే ఇమామెక్టిన్ బెంజోయేట్ 2.5 గ్రాములు లీటరు లేదా ఇండాక్స్ కార్బ్ 1 మిలీ లేదా క్లోరిపైరిఫాస్ 50 శాతం ఈసి 2.5 మిలీ లీటరు లేదా క్లోరాన్ త్రినిలిప్రోల్ (కారాజెన్) 50 మిలీ ఒక ఎకరాకి చొప్పున నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ మందులు మరూకా మచ్చల (పూతలో వచ్చే) పురుగును నివారిస్తుందని తెలిపారు.

## రైతులు వర్షపు నీరు తొలగించాలి



**విడవలూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండలం రామతీర్థం, రామచంద్రపురం గ్రామాలలో వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను శాస్త్రవేత్తలు కేవికే కోఆర్డినేటర్ శివజ్యోతి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాల్లో ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించి ఒక ఎకరంకి బూస్టర్ డోస్ 25 కేజీలు యూరియా, 15 కేజీలు పొటాష్, కార్బన్ డిజైన్ ఒక గ్రామం లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి వాడుకోవాలని సలహాలు సూచనలు అందించారు. అదే విధంగా ఐదు సెంట్లు భూమిలో నారుమడిలో ఒక కేజీ యూరియా, కేజీ పొటాషియం వాడాలన్నారు. అనంతరం సైంటిస్ట్ ఓబయ్య పొలాలను పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ మధుసూదన్, ఏ డి ఏ కోవూరు డి .సుజాత, మండల వ్యవసాయ అధికారి పి వెంకట కృష్ణయ్య వి ఏ ఏలు ఎం.సాయి, మహేష్, ఎం వెన్నెల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజక వర్గం హ్యూమన్ రైట్స్ పరిరక్షణ విభాగానికి నియామకం



**బిట్రగుంట,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ప్రజా సంకల్ప వేధిక సంస్థ తరుపున భవాని ఎడ్యుకేషనల్ సొసైటి డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు ను మానవ హక్కుల పరిరక్షణ విభాగం ఇంచార్జిగా కావలి నియోజక వర్గంనకు నియమి స్తున్నట్లు ఆ సంస్థ అధినేత మదిరి రంగసాయి రెడ్డి ఉత్తర్వులు జారిచేశారు.ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కు తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తనను కావలి నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు మదిరి రంగసాయి రెడ్డి గారికి కృతఘ్నతలు తెలిపారు.

## ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలు

**కలిగిరి,డిసెంబర్2, ప్రభాతవార్త;** తుఫాన్ గత నాలుగురోజులుగా వానలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి.పెద్దవానలు కురవకపోయినా రోజంతా చిరుజల్లులు, చలిగాలు వీస్తున్నాయి. దీనితో విపరీతమైన చలిపుడుతుంది. ఈచలి గాలులకు చాలామంది ఇళ్లనుండి బయటకు రాలేని పరిస్తితి ఏర్పడుతుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రబావంతో రోజంతా చిరుజల్లులు పడుతున్నాయి. చలి గాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు అనేకప్రాంతాలలో ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు.దోమల బాదలుకూడా అదికంగానే ఉందని ప్రజలు వాపోతున్నారు.